దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

- ప్లాస్టిక్ వాడినందుకు మద్యం షాపు యజమానికి జరిమానా

మద్యం దుకాణా యజమానికి జరిమానా విధిస్తున్న కమిషనర్ మురళీకృష్ణ

రామకృష్ణాపూర్, జూలై 14 : రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు వార్డుల్లో గల కిరాణా, మద్యం దుకాణాలు, చికెన్ సెంటర్లలో ఆదివారం మున్సిపల్ సిబ్బందితో కమిషనర్ మురళీకృష్ణ తనిఖీలు చేశారు. రామకృష్ణాపూర్ అంగడిబజార్ వద్ద గల పెద్దమ్మ తల్లి మద్యం దుకాణంలో ప్లాస్టిక్ విని యోగిస్తున్నందుకు రూ.5 వేల జరిమానా విధించారు. మద్యం దుకాణం ముందు నిర్వహిస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ తనిఖీ చేయగా, కాలం చెల్లిన వంటకాలు, చికెన్ నిల్వ చేయడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. చికెన్ సెంటర్లలో వ్యర్థాలను ఇష్టారీతిన పడేస్తున్నారని, పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే మద్యం షాప్‌పై చర్యలు తీసుకోవద్దని పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాకులు కమిషనర్‌పై ఒత్తిడి చేసినట్లు సమాచారం.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

వాంకిడి, జూలై 14 : ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఆదివాసులకు, దళితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని నేతకాని(మహార్) సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల ఇందాని గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య,రాష్ట్ర నాయకులు డోలి సురేశ్, జుమ్మిడి లక్ష్మణ్‌లు పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పహానీలు ఇవ్వాలని, ఇందాని గ్రామంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, నేతకాని సంఘం తరుపున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు జాడి అరుణ్, దుర్గం వెంకటి, జాడి అశోక్, చునార్కర్ పుండలిక్, జాడి చిత్రు, రాంటెంకి ప్రభు, మహత్మే హోక్టు, రాంటెంకి నాందేవ్, జైపాల్, నగేశ్, చాపిడి రవితేజ, కొప్రగడే సాయి కుమార్, చునార్కర్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వర్ సేవలు ఎనలేనివి

రాజేశ్వర్-మంజుల దంపతులను సన్మానిస్తున్న ఎంఈవో

చెన్నూర్ టౌన్, జూలై 14 : పాఠశాలకు, సమాజానికి రాజేశ్వర్ చేసిన సేవలు ఎనలేనివని చెన్నూర్ ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. కవిగా, రచయితగా, కళాకారుడిగా, సమాజసేవకుడిగా రాజేశ్వర్ అనేక రంగాల్లో ప్రావీణ్యత సంపాదించారని, సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ముందుంటారని కొనియాడారు. చెన్నూర్ బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో ఆదివారం రాజేశ్వర్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కే రాజేశ్వర్ ఉపాధ్యాయ వృత్తిలో 29 ఏండ్లుగా సేవలందించారని తెలిపారు. అనంతరం రాజేశ్వర్-మంజుల దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహవాది సుధాకర్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జక్కెపల్లి నాగేశ్వర్ రావు, రిటైర్డ్ లెక్చరర్ పొట్టాల సుధీర్, పట్టణ ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

36 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై..

జైపూర్ మండల కేంద్రంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో 1988-89 పదోతరగతి బ్యాచ్.. ఆప్యాయంగా కలుసుకున్నది. 36 ఏండ్ల తర్వాత ఒక్కచోటుకు చేరుకున్నది. అందుకు ఆదివారం అదే పాఠశాల అ'పూర్వ' సమ్మేళనం ద్వారా వేదికైంది. ఈ సందర్భంగా ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అలనాటి గురువులు సదానందం, సుభాష్ చంద్రబోస్, కేవీఎం ప్రకాశ్‌రావు, జ్ఞానలీల, అప్పటి విద్యార్థులు సంపత్, జుమ్మిడి రాయమల్లు, గద్దల వెంకటి, రాంచందర్, మద్దుల రామన్న, బండ లింగస్వామి తదితరులు ఉన్నారు.

- జైపూర్, జూలై 14

ఆనాటి ఉపాధ్యాయులతో 1988-89 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత

'సీజనల్'పై జాగ్రత్తలు తీసుకోవాలి

బెల్లంపల్లి, జూలై 14 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత సూచించారు. మున్సిపాలిటీలోని 19వ వార్డులో మురుగు కాలువలు, ఇతర చోట్లా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంట్లోకి దోమలు రాకుండా చూసుకోవాలని సూచించారు. అనవసర పాత్రలు, ఇతర వస్తువుల్లో నీటి నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేశ్, ఏఈ సందీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్, టీఎంసీ దుర్గయ్య, ఆర్పీ రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్త ధనలక్ష్మి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన..

19వ వార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ పనులను చైర్‌పర్సన్ శ్వేత పరిశీలించారు. తుది దశకు చేరుకున్న మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే మార్కెట్ స్టాళ్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకతతో కలెక్టర్ నేతృత్వంలో జరుగుతుందని వెల్లడించారు.

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే రౌడీషీట్

బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ దేవయ్య

బెల్లంపల్లి, జూలై 14 : చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై రౌడీషీట్ నమోదు చేస్తామని వన్‌టౌన్ సీఐ దేవయ్య హెచ్చరించారు. ఆదివారం తెల్లవారుజామున పట్టణంలోని కన్నాలబస్తీలో వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. బస్తీని ఒకేసారి అన్ని వైపులా 60 మంది పోలీసులు కట్టడి చేశారు. అంతా నిర్బంధించి తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంట్లోని వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారా.., అపరిచిత వ్యక్తులు ఇక్కడ షెల్టర్ తీసుకున్నారా.. అనే కోణంలో విచారించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ అష్టలుద్దీన్‌తో కలిసి సీఐ మాట్లాడారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని, నంబర్‌ప్లేట్లు లేని 45 బైకులు, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం కొత్త చట్టాలపై అవగాహన, సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలు

పరీక్షలు చేస్తున్న వైద్యులు

మెగా వైద్య శిబిరానికి స్పందన

రామకృష్ణాపూర్, జూలై 14 : రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మ్యాక్స్ క్యూర్, రాఘవేంద్ర పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ మెగా వైద్య శిబిరానికి పట్టణ ఎస్: జీ రాజశేఖర్, తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. జనరల్ ఫిజీషియన్ తేజస్విని, క్రిటికల్ కేర్ అండ్ అనస్థీషియా నాగరాజు, పిల్లల వైద్య నిపుణులు ఎం సతీశ్‌కుమార్, జనరల్ జర్జన్ ఎన్ శ్రీకర్‌రావు, స్త్రీల వైద్య నిపుణురాలు జీ లక్ష్మి పాల్గొని 700 మందికి ఈసీజీతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా రూ.లక్ష విలువైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ, తవక్కల్ విద్యా సంస్థల డైరెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఉచిత మందులతో పాటు, వైద్య సేవలు అందించిన మ్యాక్స్ క్యూర్, రాఘవేంద్ర పిల్లల దవఖాన వైద్యుల బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆ దవాఖానాల యాజమాన్యాలు ఏడాదిలో 12 సార్లు ఓపీ ఫీజులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు ప్రజలకు హెల్త్ కార్డులను అందించారు. ఈ శిబిరంలో వైద్య సేవలు అందించిన వైద్యులను తవక్కల్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వేలాలలో అగ్నిగుండాల మహోత్సవం

జైపూర్, జులై 14 : మండలంలోని వేలాల మల్లికార్జునస్వామి సన్నిధిలో ఆదివారం భక్తులు, ఆలయ కమిటీ అగ్నిగుండాల మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యేటా తొలి ఏకాదశికి ముందు ఈ మహోత్సవం నిర్వహిస్తారు. రెండు రోజుల ఈ వేడుకలో మల్లన్నస్వామి, భ్రమరాంబికలను ఆలయం నుంచి డోలు చప్పుళ్ల నడుమ భక్తులు గోదావరికి తీసుకెళ్లి, పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయానికి ఊరేగింపుగా తీసుకువస్తారు. సోమవారం ఆలయం వద్ద అగ్నిగుండాల మహోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు నిప్పులపై నడుస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈవో రమేశ్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

గోదావరి వద్ద ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

పీఆర్టీయూటీఎస్ సమావేశం

కాగజ్‌నగర్ రూరల్, జూలై 14 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్త సభ్యులతో ఆదివారం జూమ్ వేదికగా పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు, ఆడె ప్రకాశ్ మాట్లాడారు. జిల్లాలో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ఈ నెలలో క్లియర్ చేయిస్తామన్నారు. సెప్టెంబర్ వరకు నూతన ఉపాధ్యాయులు నియామకమైన తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులందరూ రిలీవ్ అవుతారన్నారు. ఎస్‌జీటీలకు ప్రాథమిక పాఠశాలలలో 5,500 ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరు కోసం కృషి చేస్తామని తెలిపారు. 317 ద్వారా ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాకు బదిలీ కోసం కృషి చేస్తామని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ కోసం కృషి చేస్తామని, అలాగే ఏకీకృత సర్వీసు నిబంధనలు సాధించి, ఎంఈవో పోస్టులు, డైట్ లెక్చరర్ ఉద్యోగోన్నతుల ద్వారా లభించేలా కృషి చేస్తామని వెల్లడించారు. పీఆర్టీయూ సభ్యత్వ నమోదు 18వ తేదీన అన్ని మండలాల్లో ఘనంగా ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో ఎనగంటి భిక్షపతి, చునార్కర్ అనిల్ కుమార్, గుండు యాదగిరి, ఆడె దత్తు, మోహన్, గణపతి, దేవ్ రావు చౌహాన్, పత్తిపాక శ్రావణ్, కమలాకర్ రెడ్డి, సునీత, వినేశ్, జగదీశ్, జాడి శ్రీనివాస్, పురుషోత్తం, రవిశంకర్, సాంబశివరావు, లెవన్ కుమార్, ఇందారపు వికాస్, వసంత్ రామారావు, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో ఒకరి మృతి

మంచిర్యాల అర్బన్, జూలై 14 : మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్ అండర్‌బ్రిడ్జి సమీపంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం, రుద్రాపూర్ గ్రామానికి చెందిన లేండుగురి చిన్న (19) పట్టాలు దాటుతుండగా, రైలు ఢీకొని మృతిచెందినట్లు రైల్వే ఎస్ఐ టీ సుధాకర్ తెలిపారు. లేండుగురి చిన్న రాజీవ్‌నగర్‌లో ఉంటూ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగింది. మృతదేహానిన పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మురళికి సన్మానం

దండేపల్లి, జూలై 14 : ఉద్యమగాన కోకిల అవార్డు అందుకున్న దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన ధూంధాం ఉద్యమ గాయకుడు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు ముల్కల్ల మురళిని ఆదివారం జీపీ కార్యాలయంలో గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

నెన్నెల, జూలై 14 : మండలంలోని నందులపల్లి గ్రామానికి చెందిన సోమిసెట్టి హన్మంతు శనివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. వ్యవసాయానికి మందు కొట్టేందుకు స్ప్రే డబ్బా కొనుక్కొని వస్తానని చెప్పి ఇంట్లో నుచి రూ.30వేలు తీసుకొని వెళ్లాడు. రాత్రి వరకు రాపోవడంతో చుట్టు పక్కల గ్రామాల్లో ఆరా తీశారు. ఆచూకీ దొరక్కపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.

వారబంధీకి అనుగుణంగా నీటిని వినియోగించుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 14 : వట్టివాగు ప్రాజెక్టు కింద సాగు చేసుకుంటున్న రైతులు వారాబంధీకి అనుగుణంగా నీటిని వినియోగించుకోవాలని ఆదివారం వట్టివాగు ఏఈ షేక్ జానీ తెలిపారు. రైతులు సాగునీటిని సరైన విధంగా వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయకట్టు స్థిరీకరణకు తమకు సహకరించాలని కోరారు. అక్టోబర్ 31 వరకు ఈ వారాబంధి కొనసాగుతుందని వివరించారు.

ఎమ్మెల్యేను కలిసిన చైర్మన్

దండేపల్లి, జూలై 14 : గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి ఆదివారం మంచిర్యాలలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావును మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులతో కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్నారు. ఆదివాసుల అభ్యున్నతికి కృషిచేస్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కకు రుణపడి ఉంటానన్నారు.

ఏసీపీ చిత్రపటానికి పాలాభిషేకం

ఏసీపీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

భీమారం, జూలై 14 : సమస్య పరిష్కరించి, న్యాయం చేసిన జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ చిత్రపటానికి భీమారం మండలం ఆరెపల్లి శివారు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము సాగుచేసుకుంటున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారన్నారు. ఎన్నో ఏండ్లుగా పోరాడుతున్నా, మా పంటలను ధ్వంసం చేసినా ఎవరూ పట్టించులేదని తెలిపారు. ఈ క్రమంలో జైపూర్ ఏసీపీ స్పందించి గ్రామానికి చెందిన చెరుకు సరోత్తమ రెడ్డి, కట్ట నాగరాజు, పర్తిరెడ్డి మహేశ్వర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు, కట్ట నాగరాజును జైలుకు పంపినట్లు చెప్పారు. బెదిరింపులకు పాల్పడిన నల్లాల రాజలింగుపై కేసులు పెట్టినట్లు వారు తెలిపారు. తమ పాలిట దేవుడిగా ఏసీపీ ఉన్నారన్నారు.

'ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

పెంచికల్ పేట్, జూలై 14 : తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గోపాలకృష్ణ ఫర్టిలైజర్ యజమాని గోపాల్ పోలీసులను కోరారు. ఆదివారం పెంచికల్‌పేట్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తనపై, తన ఫర్టిలైజర్ దుకాణంపై తెలిగె మల్లేశ్ వ్యక్తిగత విభేదాలతో కక్షపూరితంగా ఆరోపణలు చేస్తున్నాడన్నారు. అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్నానని, తప్పుడు బిల్లులు అందించానని అంటున్నారని తెలిపారు. అయితే ఆ బిల్లులకు తనకు ఏ సంబంధమూలేదని, తన షాపునకు సంబంధించిన కావాలని పేర్కొన్నారు. 15 రోజుల క్రితం ట్రాక్టర్ ద్వారా ఇతర గ్రామాలకు ఇసుక తరలిస్తుంటే అడ్డుకున్నందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని చెప్పారు. ఆయనతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా పోచమ్మ బోనాలు

తాండూర్, జూలై 14 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రజలు ఉపవాసాలతో బోనాలు వండి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి కాలనీలో మైసమ్మలకు సైడ్ పిల్లల పేరుతో మొక్కులు చెల్లించుకున్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతమైన తాండూర్ ఏరియా లో వాహనదారులు, ట్రాలీల యజమానులు, ఆటో డ్రైవర్లు తమ యూనియన్ల ఆధ్వర్యంలో, సింగరేణి కార్మికులు సామూహికంగా సైడ్ పిల్లల పూజలు నిర్వహించారు.

జన్నారంలో..

జన్నారం, జూలై 14 : జన్నారం మండల కేంద్రంలో పొనకల్ మున్నూర్ కాపుసంఘం అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి అప్పల జలపతి ఆధ్వర్యంలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ల నడుమ ఉరేగింపుగా ఆలయానికి వెళ్లారు. గోపి సత్యనారాయణ, రాజన్న, శ్రీనివాస్, రామన్న, మహిళలు పాల్గొన్నారు.

కొత్తమామిడిపెల్లిలో..

దండేపల్లి, జూలై 14 : దండేపల్లి మండలం కొత్త మామిడిపెల్లిలో మహిళలు ఇంటింటా బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి బయల్దేరారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అలాగే మండల కేంద్రంలో వాహనదారులు రోడ్డు మైసమ్మకు పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.

పుంజుమేరగూడలో..

రెబ్బెన, జూలై 14 : రెబ్బెన మండలం పుంజుమేరగూడలో భువమ్మతల్లి దేవస్థానంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేవారు. 16వ తేదీ మంగళవారం పెద్ద సరిగెత్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరానగర్ గ్రామంలో కొలువైన శ్రీ కనకదుర్గదేవి స్వయంభూ మహాంకాళి ఆలయంలో భక్తులు అషాడమాసం మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకుడు దేవర వినోద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదానం ఏర్పాటు చేశారు.

రక్తనిధి కేంద్రానికి ఆర్వో ప్లాంట్

మంచిర్యాల అర్బన్, జూలై 14 : జనసేన ఫౌండేషన్ మంచిర్యాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన కుందారపు రవీందర్-కళావతి దంపతులు తమ కొడుకు కీ.శే. కుందారపు సురేశ్ కుమార్ జ్ఞాపకార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల రక్తనిధి కేంద్రానికి ఆదివారం రూ.25 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ (ఆర్వోప్లాంట్)ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. సురేశ్ కుమార్ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కాసిపేట, జూలై 14 : కాసిపేట మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల న్యూరో సైకియాట్రి సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మానసిక వైద్య శిబిరం నిర్వహించారు. ఆ సెంటర్ ప్రముఖ మానసిక వైద్యులు రవి వర్మ, సాయి లక్ష్మి హాజరై, పరీక్షలు చేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన వచ్చింది. మండలంలోని ప్రజలు తరలివచ్చి, సద్వినియోగం చేసుకున్నారు. వైద్యులు ప్రజలకు సలహాలు, సూచనలు అందించారు. మైండ్ మ్యాటర్స్ మంచిర్యాల సీఈవో ఎండీ బొగే సత్యంకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

గిరిజనుల మొక్కులు

కాసిపేట, జూలై 14 : రొట్టెపల్లి జీపీ పరిధి చిక్రంగూడ శివారులోని అటవీ ప్రాంతంలో గిరిజనులు పస్కా పిల్ల మొక్కులు చెల్లించుకున్నారు. అడవి తల్లి బాగుండాలని, పశువులను రక్షించాలని, అడవి జంతువులతో తమకు హానీ జరుగకూడదని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, గ్రామ పటేల్ చిక్రం భీము, చిక్రం రాందాస్, పెంద్రం జగన్, చిక్రం తిరుపతి, చిక్రం జంగు, చిక్రం భగవంత్ రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాంబాబు

మందమర్రి రూరల్, జూలై 14 : ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా మొయ్య రాంబాబు ఎన్నికయ్యారు. సింగరేణి పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో 307 ఓట్లకు గాను, 288 ఓట్లు పోల్ అయ్యాయి. మేడి రాజుకు 111 రాగా, మొయ్య రాంబాబుకు 177 ఓట్లు వచ్చాయి. 66ఓట్లతో రాంబాబు గెలుపొందారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ తీశారు.

యువకుడిపై దాడి

మంచిర్యాల అర్బన్, జూలై 14: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడకు వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఓ యువకుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ మహేందర్ తెలిపిన ప్రకారం గాంధీనగర్ యువకుడు మంగ రాజు అశ్విన్ (36)ను పాత కక్షలతో స్నేహితుడైన దీపక్, మరికొందరు కలిసి దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో అశ్విన్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారమిచ్చారన్నారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

నస్పూర్, జూలై 14 : ప్రభుత్వ ఉపాధ్యాయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. మంచిర్యాలలోని టీ కన్వెన్షన్ హాలులో ఆదివారం పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ కృతజ్ఞత సభకు ఆయన హాజరై, మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా విద్యాశాఖలో పరిష్కారం కాని బదిలీలు, ఉద్యోగోన్నతులను ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు, ఈ నిధులతో పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్, రవి, సాంబమూర్తి, సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, ఉమాకాంత్, మనోహర్, కొండు జనార్దన్, పెట్టం తిర